ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 10.04.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలో ప్రీ స్కూల్, ఎల్ కేజీ, యుకేజీలను ప్రవేశపెట్టనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంచిరేవుల వద్ద యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ముఖ్యమంత్రి ఈరోజు ప్రారంభించారు.
2. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పర్యావరణ, అటవీ శాఖల సాధికార కమిటీ ఈ రోజు గచ్చిబౌలి భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించింది.
3. భారతీయ జనతా పార్టీ ఈ రోజు నుంచి రాష్ట్రంలో గాంవ్ ఛలో - బస్తీ ఛలో కార్యక్రమాన్ని చేపట్టింది.
4. ఈ రోజు మహవీర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని జైన మతస్థులు పలు ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

----------------------------

**సీఎం యంగ్ ఇండియా**

రాష్ట్ర విద్యా విధానంలో మార్పులు చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలో ప్రీ-స్కూల్, LKG, UKG లను జోడించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ సమీపంలోని మంచిరేవుల గ్రే హౌండ్స్ క్యాంపస్ లో యంగ్ ఇండియా

పోలీస్ స్కూల్ ను ముఖ్యమంత్రి ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాంగ్ ఇండియా తన బ్రాండ్ లో భాగమని, గాంధీజీ పత్రిక యాంగ్ ఇండియానే తన నినాదమని ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్ తరాలకు, ప్రజలకు అవసరమైనవి అందించటమే, తమ ప్రజాపాలన ప్రాధామ్యమని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లో ఉన్నదని తాను పూర్తిగా విశ్వసిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో ఉన్న లోపాలను సవరించేందుకే, త్వరలో ప్రీ స్కూల్ ను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చనున్నట్లు వెల్లడించారు. యాంగ్ ఇండియా పోలీసు స్కూల్ ను సైనిక పాఠశాలల స్థాయిలో KG నుంచి PG వరకు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో తీర్చిదిద్దాలనీ, 100 కోట్ల కార్పస్ నిధిని ఏర్పాటు చేసుకునేందుకు అవసరం అయిన అనుమతులు ఇస్తామనీ, అందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాంసిబిలిటీ నిధులను కూడగట్టుకోవాలనీ ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పాఠశాల బోర్డుకు సూచించారు.

**(Soundbyte- CM)**

అంతకు ముందు IT, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రైవేటు విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దే లక్ష్యంతో యాంగ్ ఇండియా పోలీసు స్కూల్ రూపుదిద్దుకుందని అన్నారు. విద్యతో పాటూ, వ్యక్తిత్వ వికాసంలో కూడా పోలీసుల పిల్లలను అగ్ర శ్రేణిలో నిలపాలన్నారు. తమ ప్రభుత్వ ప్రాధామ్యాల్లో విద్యా, వైద్య రంగాలున్నాయని గుర్తు చేశారు.

**(Soundbyte- శ్రీధరబాబు)**

DGP Dr జితేందర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ CV ఆనంద్, పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు మహేందర్ రెడ్డి,

శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, పలువురు పోలీసు ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు.

**MSL**

-------------------------

**గచ్చిబౌలి**

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను సుప్రీంకోర్టుకు అందజేయనుంది. టీజీఐఐసీ ఈ భూముల చదును చేపట్టిన నేపథ్యంలో సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ ఎంపవర్ కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు ఈ రోజు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపారు. ఈ మధ్యాహ్నం వారు ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించే అవకాశాలున్నాయి.

**(DESK)**

--------------------------

**BJP**

ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి భారతీయ జనతా పార్టీ నేటి నుంచి రాష్ట్రంలో మూడు రోజుల గాంవ్ ఛలో- బస్తీ ఛలో – కార్యక్రమాన్ని చేపట్టింది. పార్టీ వ్యవస్థాపక దినోత్సవాల్లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు బస్తీలు, గ్రామాల్లో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటారు. వక్ఫ్ సవరణ చట్టంపై అగాహన కల్పిస్తారు. స్థానికంగా

గుడిలోనో, ఆరోగ్య కేంద్రంలోనో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించి కనీసం 10 మంది కేంద్ర పథకాల లబ్దిదారులతో ముచ్చటిస్తారు. పార్టీ బూత్ స్థాయి కమిటీ సమావేశాలు కూడా నిర్వహిస్తారు.

**MSL**

--------------------

**పొన్నం- సబర్మతి**

గుజరాత్‌లోని  సబర్మతి నదిని హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. సబర్మతి మాదిరి మూసి అభివృద్ధికి అవకాశాలను ఆయన అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో జిహెచ్ఎంసి బృందం కూడా సబర్మతి నదిని సందర్శించి, సబర్మతి నది మాదిరి మూసీ పునరాభివృద్ధిలో మొదటి దశ కింద బాపు ఘాట్ వరకు చేసే అభివృద్ధి అంశాలను అధ్యయనం చేస్తారని మంత్రి తెలిపారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మహేష్ కుమార్ గౌడ్ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంత్రి ప్రభాకర్ వెంట ఉన్నారు.

**(PTC-HYD)**

--------------------------

**ఖమ్మం- కలెక్టర్**

ఖమ్మం జిల్లాలో 'మా పాప - మా ఇంటి మణిదీపం' పేరిట వినూత్న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిలాఖాన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం కింద

జిల్లాలో ఆడపిల్ల పుట్టిన ఇంటికి అధికారులు వెళ్లి మిఠాయి పొట్లం ఇచ్చి శుభాకాంక్షలు చెబుతారని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాశవాణికి తెలిపారు.

----------- **BYTE** కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ------------

**(PTC-KMM)**

-----------------

**మహావీర్ జయంతి**

జైన మతస్థులకు చెందిన ధర్మ ప్రచార గురుడు భగవాన్ మహావీరుని జయంతిని ఈరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా మహావీరుడు బోధించిన అహింస, అస్తేయ, బ్రహ్మచర్యం, సత్యం, అపరిగ్రహం అనే ఐదు సూత్రాలను గుర్తు చేసుకుంటూ జైన మతస్థులు ఆయన గౌరవార్ధం ప్రభాత్ ఫేరీ, ఊరేగింపు, ఉపవాసాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆసిఫాబాద్ లో జైనుల ఆధ్వర్యంలో మహావీర్ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తేరువీధిలోని జైనుల ఆలయంలో జైనులు, మార్వాడీలు మహావీర్ విగ్రహంతో ఊరేగింపు చేపట్టారు. మార్వాడి సమాజ్ అధ్యక్షులు అజీత్ లోడ, మార్వాడి సమాజ్ మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

**(DESK/PTC-ASFB)**

-------------------------

**స్లాట్ బుకింగ్**

రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానాన్ని ఈరోజు నుంచి అమలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా.. ముందు ప్రయోగాత్మకంగా 22 కార్యాలయాల్లో ఈ విధానం అమలు చేయనున్నారు. స్లాట్ బుకింగ్ వల్ల కేవలం 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుంది.

**(DESK)**

----------------------------

**వాతావరణం**

క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో ఈ ఉదయం వడగండ్ల వర్షం కురిసింది. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు, చేర్యాల, మద్దూరు మండలాల పరిధిలో పలు గ్రామాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వడగండ్ల వర్షం కురిసింది. దీంతో కోతకు వచ్చిన వరి నేలపాలైంది. కల్లాల్లో ఆరబోసిన వరి పంట కూడ తడిసిపోయింది. మామిడికాయలు నేలరాలాయి, పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా పలు గ్రామాల్లో భారీ వడగండ్ల వాన కురిసింది. వరి మొక్కజొన్న, నువ్వుల పంటలకు నష్టం జరిగింది. మామిడి తోటలు కూడ దెబ్బతిన్నాయి. ఇలా ఉండగా ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత అధికంగా ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో 41 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

**డెస్క్/పీటీసీ/రాజన్న సిరిసిల్ల/సిద్దిపేట**

-------------------------

**రైతు అవగాహాన**

మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలంలో మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టు పరిశ్రమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలరావు మాట్లాడుతూ.. రైతులు ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటలకు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగి చేపట్టాలని సూచించారు. మల్బరి సాగు వల్ల రైతులకు ఎకరానికి 2లక్షల రూపాయల నికర ఆదాయం లభిస్తుందని ఆయన అన్నారు. మల్బరి సాగుకు ప్రభుత్వం 4 లక్షల రూపాయల వరకు రాయితీ కల్పిస్తుందని తెలిపారు.

**పీటీసీ/మహబూబాబాద్**

--------------------------------

**వేద పాఠశాల**

యాదాద్రి టెంపుల్ సిటీలో వేద పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం 23 కోట్ల 78 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది.  యాదగిరిగుట్టలో 15 ఎకరాల స్థలాన్ని వేద పాఠశాల కోసం ప్రభుత్వం కేటాయించింది.

**(PTC-YBG)**

----------------------------